PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 102 | 23 గురువారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# పధాని మోదీతో చంద్రబాబు భేటీ



పజాసీమ న్యూస్:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేం దుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు సమాచారం. ఈరోజు(బుధవారం) చంద్ర బాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పల నాయుడు కూడా ప్రధానిని కలిశారు.

భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

ఢిల్లీలో ప్రధానితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

ఆగస్ట్ 1న జరగనున్న కార్యక్రమానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

ప్రత్యేక బాధ్యతలతో నలుగురు ఐఏఎస్ అధికారుల నియామకం

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని అంచనా



## మంగళగిరి కోసం బాబుతో గొడవ పడ్డా

నిధులకు కొరత ఉన్నా, అభివృద్ధిలో వెనకడగు లేదు

నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీలో లోకేశ్

పజాసీమ న్యూస్: :

మంగళగిరి నియోజకవర్గంలో రెండో రోజు పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. 'మన ఇల్లు - మన లోకేశ్' పేరిట మంత్రి నారా లోకేశ్.. ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. రెండు రోజుల్లో 3,000 మందికి పట్టాలను పంపిణీ చేయనున్నారు. కొండవాలు ప్రాంతాలు, అటవీ భూములు, దేవాలయ భూముల్లో ఇల్లు నిర్మించుకొని దశాబ్దాలుగా ప్రజలు నివసిస్తున్నారు. దీంతో అర్హులైన పేద కుటుంబాలకు మంత్రి బట్టలు పెట్టి.. పసుపు, కుంకుమలతో పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నా మంగళగిరిలో అభివృద్ధి ఆగట్లేదని తెలిపారు. మంగళగిరి అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుతో కూడా గొడవ పెట్టుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ నిధులతో ఇబ్బంది ఉంటే సీఎస్సార్ నిధులు, వివిధ ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఎక్కడా ఎలాంటి ఆరోపణలు లేకుండా పారదర్శకంగా ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టామన్నారు. ఇచ్చిన హామీ మేరకు బొట్టు పెట్టి ఇళ్ల పట్టాలను అందజేస్తున్నట్లు చెప్పారు. దేశం మొత్తం నిడమర్రు పాఠశాల గురించి మాట్లాడుకోవడం గర్వంగా ఉందన్నారు.



## పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

ఒక్క దాంటలో కూడా దోషులను తేల్చలేదు

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే

మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్

పజాసీమ న్యూస్:



గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహుల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతి మయంగా ఉందని ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడు తున్నారని, ఇది సరైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. గత పదేళ్లల్లో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని

## ఏపీలో తల్లికి వందనం నిధుల విడుదల..

- రాష్ట్ర వ్యాప్తంగా 42.70 లక్షల మంది తల్లులకు లబ్ధి
- రూ. 10,120.78 కోట్లను జమ చేయనున్న ప్రభుత్వం
- ఖపిల్లల చదువులు కుటుంబానికి తరగని ఆస్తి అన్న లోకేశ్

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'తల్లికి వందనం' పథకం నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 42.70 లక్షల మంది అర్హులైన తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లను ప్రభుత్వం జమ చేస్తోంది. ప్రతి విద్యార్థి తల్లికి రూ.13,000 చొప్పున అందుతున్న ఈ నిధుల జమ ప్రక్రియ ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఈ ఆర్థిక సాయాన్ని అందజేయడం వల్ల విద్యార్థుల చదువులకు ఎటువంటి అవాంతరాలు ఎదురుకావని అన్నారు. పిల్లలే మన అసలైన సంపదని, వారి చదువులే కుటుంబానికి తరగని ఆస్తి అని వ్యాఖ్యానించారు. గతంలో ఉన్న ఆంక్షలను తొలగించి, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఈ పథకం ఫలాలను వేర్వేరుగా వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేస్తున్న దాదాపు 67.47 లక్షల మంది విద్యార్థులకు దీనివల్ల ప్రయోజనం కలుగుతోందని వివరిస్తూ, పిల్లల చదువు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి తల్లికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.




## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్.

కుమారుడి ప్రమాద కేసులో కుట్ర ఆరోపణలు

శ్రీకాకుళంలోని నివాసం నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

ఇంటి వద్ద వైకాపా కార్యకర్తలు చేరడంతో ఉద్రిక్తత

కొడుకు చేసిన బైక్ ప్రమాదంలో గొర్రెల కాపరి దానయ్య మృతి

కుమారుడిని కాపాడేందుకు కుట్ర చేశారనే ఆరోపణలు

మరో వ్యక్తిని కేసులో ఇరికించేందుకు ప్రయత్నించారని అభియోగంబాధిత కుటుంబాన్ని ప్రలోభపెట్టారని కేసు నమోదుశ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పోలీసులు గురువారం అరెస్ట్ చేశ్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



## సీదిరి కుమారుడి కేసు

దానయ్య కుటుంబానికి రూ. 5 లక్షలు అందించిన పార్థసారథి

సీదిరి కొడుకు బైక్ ఢీకొని మృతి చెందిన దానయ్య

గౌతు శిరీషతో కలిసి బాధిత కుటుంబాన్ని కలిసిన పార్థసారథి

వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ నడిపిన బైక్ ఢీకొని దుర్మరణం పాలైన గొర్రెల కాపరి దానయ్య కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఎకుటుంబాన్ని కలసిన మంత్రి, వారికి ధైర్యం చెప్పి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. గొర్రెల కాపరి సంఘం తరపున రూ.3 లక్షలు, తన తండ్రి జ్ఞాపకార్థం ఉన్న 'కేపీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్' ద్వారా మరో రూ.2 లక్షలు కలిపి ఈ సాయాన్ని కుటుంబ



## తిరుమలలో 7వ మైలు వద్ద ఆంజనేయస్వామి విగ్రహం చోరీ

విగ్రహాన్ని తీసుకెళ్లిన కాషాయ దుస్తులు ధరించిన వ్యక్తి

సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలు

తీవ్ర ఆవేదనకు గురవుతున్న భక్తులు

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో అత్యంత షాకింగ్ ఘటన వెలుగుచూసింది. మొదటి ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద భక్తుల నిత్య పూజలందుకునే ప్రాచీన ఆంజనేయస్వామి విగ్రహం మాయమైంది. నిత్యం వందలాది మంది భక్తులు ఆగి స్వామివారిని దర్శించుకునే ఈ ప్రాంతంలో విగ్రహం కనిపించకపోవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.



ప్రజాసీమ

# సంపాదకీయం

## ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు !

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే... పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు.ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాల నుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది.నీట్‌పై చర్చించి, లీకులు లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

# అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్

## - నేడు ఆయన వర్ధంతి

ప్రజాసీమ న్యూస్:

మానవ జాతి వికాసానికి సృష్టి అందించిన వరప్రసాదమే సర్ ఆర్థ్ కాటన్. మదరాసు రాష్ట్రంలో వారు అమలు చేసిన నీటి పారుదల పనులు అద్వితీయమైన విజయాలు సాధించాయి. సర్ ఆర్థర్ కాటన్ దూరదృష్టి, సునిశిత మేధాశక్తి అమోఘం, అద్వితీయం. దక్షిణ భారతావనిలో ఎన్నో నీటి పారుదల రూపకల్పన చేసిన అన్న దాత సర్ ఆర్థర్ కాటన్ ను ప్రభుత్వం సముచితంగా అనేక బిరుదులతో సన్మానించింది.1803 మే 15వ తేది కాటన్ జన్మించారు. కుటుంబంలో అందరికంటే తల్లి వ్యక్తిత్వ ప్రభావం ఆయనపై పడింది. కాటన్ చిన్నతనం నుంచి మనో వికాసానికి సాహసానికి, ధైర్యానికి, దీక్షకు మారుపేరు. తల్లి ఇచ్చిన శిక్షణ కాటన్ కి ఎంతో ఉపక రించింది. 15 ఏళ్ళ ప్రాయంలో ఇండియాకు వెళ్ళడానికి స్కాలర్ షిప్ పొందారు. 1819 సం॥ నికి ఆర్థర్ కాటన్ జాగ్రత్తగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మెలిగి అది స్కాంబి లో చక్కగా విద్యనభ్యసించి ఏ పరీక్షకు హాజరు కాకుండానే రాయల్ ఇంజనీర్ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం సంపాదించారు. 1821 లో 18 సం॥ ప్రాయంలో ఇండియాలో ఉద్యోగంలో నియమింపబడ్డారు. 1822 సం॥లో అనేక జిల్లాల్లోని చెరువు మరమత్తు పనులను పర్యవేక్షించే పనిని అప్పగించారు. 1824 సం॥ వరకు ఈవిధంగా పనిచేసి మద్రాసు దక్షిణాన కొన్ని మైళ్ళ దూరంతో వున్న మిలిటరీ స్థావరమైన థామస్ మౌంట్ దగ్గర భవనాలు నిర్మించడానికి నియమించబడిరి. ఎనిమిదేళ్ళ సర్వీసు అయిన తర్వాత కెప్టెన్ ర్యాంక్ కు ఎదగారు. ఆయల కృషి వల్ల తంజావూరు జిల్లాలోని అనే నిర్మాణపు పనులు పూర్తి అయి రాష్టంతో సంపన్న జిల్లా గా మారింది.1828 – 29 సం॥ లలో అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తరువాత అనారోగ్య కారణాలవల్ల ఇంగ్లాండు తిరిగి వెళ్ళనలసి వచ్చింది. 1832 లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు. శక్తికి మించిన శ్రమ చేయడం వల్ల తరచు అనారోగ్యానికి గురయ్యేవారు. ఈసారి ఆస్ట్రేలియాకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ వుండగా ఒక ధనవంతుని కుమార్తె ఎలిజబెత్ ని ప్రేమించి వివాహమాడారి. 1841 సం॥ లో అక్టోబరు 10వ తేదీన వీరి వివాహం జరిగింది. తరువాత తిరిగి టాస్మోనియా వెళ్ళారు. ఆ సమయంలో రాజమండ్రి జిల్లా పరిస్తితి అద్వాహ్నంగా ఉండేది. గోదావరి తో పారే నీటిని వినియోగించి ఆ భూములను సస్యశ్యామలం చేయటం జరిగింది. అప్పటినుంచీ రాజమండ్రి జిల్లా గోదావరి జిల్లా గా పేరు గాంచింది. గోదావరి నదిపై 12 లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక ఆనకట్ట నిర్మించబడింది. ఈ ఆనకట నిర్మాణం ద్వారా ఆయన కన్న కలలు నిజమయ్యాయి. కాల్వలు తరువాత కాల్వలు, పిల్లకాత్వతు, పంట కాల్వలు త్రవ్వడం జరిగింది. 1841 నుండి 45 సం॥లు నీటి పారుదల పథకాల అమలుకై ఆయన నిర్విరామ కృషి చేశారు. 1881 వ సం॥లో ప్రచురించిన --వీలున్నచోట నీటి పారుదలకు కాల్వలను ఏర్పాటు చేయాలి. వర్షపు నీరు, బావి నీరు, ఇతర విధానాల ద్వారా లభించే నీటి కన్నా భూమిని సారవంతం చేసే ఎరువు గల్గిన నీటుని పొలాలలకు




కాల్వుల దారా పారించవచ్చును. --ఒక చోటినుండి ఇంకొక చోటికి ఉత్పత్తులను కారు చౌక ఎగుమతి చేయడానికి నీటి కంటే మరొక ఉత్తమ సాధనం లేదు. ఆ కారణంగా నీటి పారుదల కాల్వలను స్టీమ్ బోట్ లు తిరగడానికి వాలుగా నౌకాయాన సౌకర్యాలు కల్పించారు. ధవళేశ్వరం ఆలకట్ట నిర్మాణంలో సర్ ఆర్థర్ కాటన్ చూపిన ప్రతి భాపాటవాలు నేటికి మరువలేనివి. ఈ బ్యారేజి నిర్మాణం వల్ల గోదావరి డెల్టాలో 13,75,000 టన్నులు, ధాన్యము, 16,38,000 చెరుకు, 34,000 టన్నుల పప్పు ధాన్యము, చిరుధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యారేజి నిధిని 3.6. కి.మీ. దేశంతో కెల్ల అతి పెద్దదైల ధవళేశ్వరం బ్యారేజి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజిగా పిలువ బడుతున్నది. ఇండియాలో పబ్లిక్ వర్బ్ అనే పుస్తకాన్ని కూడా ఆయన రాసారు. మానవ జాతి మహోదయానికి ఇంజనీరుగా రచయితగా ఆలోచలా పరులుగా శ్రీ కాటన్ చేసిన కృషి చిరస్మరణీయమైంది. ఆయన పేదరిక నిర్మూలనకు కరువు నివారణకు అనేక నీటి పథకాలు అమలు చేసి చరిత్ర ప్రసిద్ధుడైయాడు. ఎన్ని పనులు చేసినా ఆయన సామాన్యుడే. ధర్మాన్ని నిర్వర్తించాడు. అభివృద్ధే ఆయన ఆదర్శం. అందుకే ఆయనను అన్నదాతగా పిలిచేవారు. ప్రజల హృదయాలలో శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకొని 1899 జులై 24వ తేది పరమపదించారు.

# భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్

## -నేడు అయన జయంతి

ప్రజాసీమ న్యూస్:

భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్.. అజాద్ ఈ పేరు వింటే చాలు తెల్లదొరలు గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. ఎక్కడ ఏ విధ్వంసానికి పథకం రచించి, తమపై దాడి చేస్తాడోనని ప్రాణాలు అరచేతబెట్టుకునేవారు. బ్రిటిషర్ల దాస్య శృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కలిగించడం కోసం ఎందరో మహాత్ములు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. మరెందరో వీరులు ఉరికంబమెక్కారు. అలాంటి వారిలో ముఖ్యులు భగత్ సింగ్, చంద్రశేఖర్ అజాద్. అత్యంత పిన్నవయసులోనే దేశం కోసం తమ జీవితాన్నే అర్పించిన మహాపురుషులు. దేశం గర్వించదగ్గ ఆ మహాపురుషుల్లో చంద్రశేఖర్ అజాద్ కూడా ఒకరు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా మరియు అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైల్లు పరిగెత్తించిన చంద్రశేఖర్ ఆజాద్ మనదేశం గర్వించదగ్గ అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఈయన పండిత్‌జీగా కూడా పిలువబడ్డారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బావ్రా (భాబ్ గా) గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత గ్రామంలోనే పూర్తి చేసిన ఈయన వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించారు.1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలతచెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మాగాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికిగానూ ఈయన తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారు.విచారణ సందర్భంగా కోర్టులో "నీ పేరేంటి?" అని మెజిస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు ఆయన పెద్ద శబ్దంతో "ఆజాద్" అని అరచి చెప్పారు. దాంతో ఆయనకు మెజిస్ట్రేట్ 15 కొరడా దెబ్బలు శిక్షగా విధించాడు. అయితే ప్రతి కొరడా దెబ్బకు ఆయన భారత్ మాతాకీ జై (వందేమాతరం) అంటూ గొంతెత్తి నినదించారు. ఇక అప్పటినుంచి చంద్రశేఖర్ ఆజాద్‌గా ఆయన పేరు స్థిరపడిపోయింది.సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారతదేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందేనని ఆయన బలంగా నిశ్చయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గనిర్దేశకుడిగా మారారు.1928వ సంవత్సరంలో పోలీసుల




దాడిలో తీవ్రంగా గాయపడి కన్నుమూసిన 'పంజాబ్ కేసరీ లాలాలజపతిరాయ్ మృతికి ప్రతికారంగా రాజ్ గురు, భగత్ సింగ్, బ్రిటీష్ పోలీస్ అధికారి సాండర్స్ ను కాల్చి చంపగా, సాండర్స్ వెంట వచ్చిన హెడ్ కానిస్టేబుల్ రాండ్ ను అజాద్ కాల్చి చంపాడు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ ప్రభుత్వాలు ఆజాద్ ను సజీవంగా పట్టుకునే ప్రయత్నం చేశాయి. అతనిని ప్రాణాలతో తీసుకువచ్చినా లేక చంపి తెచ్చినా 30 వేల రూపాయలు బహుమతిగా ప్రకటించారు. అ రోజు 1931, ఫిబ్రవరి 27, శుక్రవారం అలహాబాదులోని ఆల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టుముట్టారు. ఆజాద్‌ను లొంగిపోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు లొంగకుండా, ఒక్కడే పోరాడుతూ ముగ్గురు పోలీసులను హతమార్చారు. అలసిపోయేదాకా పోరాడిన ఆయన చివరి క్షణంలో తన వద్ద మిగిలిన ఒకే ఒక్క బుల్లెట్‌తో తనను తానే కాల్చుకుని అశువులు బాసారు. అజాద్ పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువత ముందు నిలిచిన ఒక మహోజ్వల ఉదాహరణ

# సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ ను పరామర్శించిన ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజాసీమ న్యూస్:



అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ పట్టణంలోని అపోలో రీచ్ ఆసుపత్రిలోరెండు రోజుల పాటు చికిత్స పొంది ఇంటికి చేరిన సీనియర్ జర్నలిస్టు ప్రజా క్రాంతి స్టాఫ్ రిపోర్టర్ పెండ్యాల రామ్ కుమార్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారంరాత్రి మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.. రామ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివి అత్యధిక మార్కులు సాధించి ఎఫ్ సెట్లో15వేల ర్యాంక్ సాధించి మంథని జేఎన్టీయూలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఏఐఎంఎల్ లో సీటు సాధించిన రామ్ కుమార్ కూతురు పెండ్యాల శ్రీనిధిని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్స్ ను శ్రద్ధగా చదివి మంచి ప్లేస్మెంట్ తో బయటికి రావాలని ఆశీర్వదించారు మంథని జేఎన్టీయూ లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది సౌకర్యార్థం మంథని బస్టాండు నుండి జేఎన్టీయూ వరకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును విద్యార్థిని పెండ్యాల శ్రీనిధి కోరారు. బస్సు ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశి భూషణ్ కాచే, శ్రీరామ్ భట్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకులసహేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మంథని సత్యంలోతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# 396 జీఓను సత్వరమే ఉప సంహరించుకోవాలి





- డాక్యుమెంట్ రైటర్ల పొట్ట కొడుతున్న కూటమి సర్కార్
- మదనపల్లె వైకాపా ఇంచార్జి ఎస్.నిసార్ అహమద్ విమర్శలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 396 జిఓకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన పెన్‌డౌన్ సమ్మెకు మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఎస్.నిసార్ అహమద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం నిసార్ అహమద్ మాట్లాడుతూ వేలాది మంది డాక్యు మెంట్ రైటర్ల జీవనోపాధిపై 396 జిఓ తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ సేవల్లో మార్పులు తీసుకు రావాలనుకుంటే సంబంధిత వర్గాలతో విస్తృతంగా చర్చించి,వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రజల ఆస్తులు,హక్కులపై ప్రైవేట్ పెత్తనం తగదని పేర్కొన్నారు.డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షులు గుణ శేఖర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే పేరుతో సంప్రదాయ వృత్తులను దెబ్బతీసే విధానాలు అమలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. సాంకేతికతను స్వాగతిస్తున్నప్పటికి,దాంతో వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి తలెత్తడం బాధకరమన్నారు.వైసీపీ ఎస్ఈసి సభ్యురాలు షమీమ్ అస్లాం మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్ల సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి,వారి ఉపాధికి పూర్తి భరోసా కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.వైసిపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి, మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ మనూజా రెడ్డిలు మాట్లాడుతూ వైకాపా కార్మికులు ,ఉద్యోగులు, చిన్న వ్యాపారులు,సంప్రదాయ వృత్తిదారుల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.రిజిస్ట్రేషన్ సర్వీస్ కేంద్రాల ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డాక్యుమెంట్ రైటర్ల పోరాటానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం

రైటర్స్ సంఘం ఉపాధ్యక్షుడు నాగ మునేంద్ర,కార్యదర్శి కంగేరి నందా,రెడ్డెప్ప యాదవ్,లవానీ మొహమ్మద్ ఖాన్,రైటర్లు సాయిశేఖర్ రెడ్డి,మురళి,పి.రమేష్,నూర్ మొహమ్మద్,దేవి,భువనేశ్వరి,నాయకులు గ్రానైట్ మహేశ్,బయ్యారెడ్డి,కొత్తపల్లి మహేష్,పాల్ చంద్రశేఖర్,ఈశ్వర్ నాయక్,సుధాకర్,మాధవ రెడ్డి,యూనస్,బొమ్మిశెట్టి మధు,ఎన్.నవాజ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చరణ్,నూర్ మొహియుద్దీన్ ఖాన్,ఆవుల సోమశేఖర్ రెడ్డి,సాంబశివా రెడ్డి,ముజీబ్,సాధిక్,చరణ్,శారదా రెడ్డి,వినుతబాయి,మంజుల,ధనలక్ష్మి,షేక్ జబి,జహీర్,సాధిక్ ,సమద్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు చొరవ చూపండి

- మునిసిఫల్ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె పట్టణ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అన్నిచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.పట్టణంలోని కొన్ని వార్డుల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు.ముందుగా రామారావు కాలనీలోని సంపును పరిశీలించారు.సంపు ద్వారా నీటి సరఫరా వ్యవస్థ గురించి అడిగి తెలుసుకున్నారు.నీటి సరఫరాను వేగవంతం చేయాలని,సంపులను వేగంగా నింపేలా చర్యలు తీసుకోవాలని,అవసరమైన అగ్నిమాపక శాఖ వాహనాలను వినియోగించాలని కలెక్టర్ సూచించారు.అలాగే అదనంగా వాహనాల అవసరం ఉంటే,మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ),రవాణా శాఖ అధికారులు,ప్రైవేట్ వాహన యజమానులతో సమన్వయం చేసి అవసరమైన వాహనాలను మున్సిపాలిటీకి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం వేంపల్లి చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్ చెరువులో నీటి లభ్యత,బోర్ల పరిస్థితి,నీటి సరఫరాకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు.అక్కడి వేంపల్లి సంపును తనిఖీ చేసి పట్టణంలోని మొత్తం తాగునీటి సరఫరా వ్యవస్థను సమీక్షించారు.పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సమిక్షించి,తాగునీటి పంపిణీని స్ట్రీమ్‌లైన్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలకు నిరంతరాయంగా,సురక్షితమైన తాగునీరు అందించేందుకు పటిష్ఠంగా అన్నిచర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,అధికారులు,ఇంజినీరింగ్ అధికారులు,అగ్ని మాపకశాఖ అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# రాజంపేట "పెద్ది"

## "పెద్ది"లాగ రాజంపేట రాజకీయం

మన ఆటగాళ్లు కూడా అవతలి టీం తో కలిస్తే ఎలా?

స్వపక్షంలోనే విపక్షం ను ఎదుర్కోవాలా

బాధ్యత తీసుకుంటే అన్నిటికీ తల వంచాలా

బండిని ట్రాక్ ఎక్కిద్దామనుకుంటే పట్టాలు తప్పిస్తోందెవరు

ఇటీవల విడుదలైన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమాలో ఒక సీన్ రాజంపేట టీడీపీ రాజకీయానికి కరెక్ట్ గా సరిపోతుంది. పెద్ది సినిమాలో రెండు టీములు క్రికెట్ ఆడుతూ పెద్ది టీం కి సంబంధించి 11 మందిలో పెద్ది తప్ప మిగిలిన పదిమంది మరియు అవతల టీం కలిసి మొత్తం పెద్ది మ్యాచ్ గెలిపించకుండా అడ్డుకున్న సీన్ చూస్తుంటే అచ్చం రాజంపేట రాజకీయానికి సరిపోయే పరిస్థితి కనిపిస్తుంది. మరి పెద్ది ఎవరు అంటే మాత్రం రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఇక్కడ గుర్తొస్తారు. ఎక్కడైనా మన టీం అవతల వాళ్ళ టీం తో ఆడితే కలసికట్టుగా ఆడి గెలిచేందుకు కృషి చేయాలి. ఒకవేళ ఎవరైనా సరిగ్గా ఆడకపోతే ఆడించేందుకు కృషి చేస్తూ మిగిలిన వాళ్ళయినా సరిగ్గా ఆడాలి. అలాకాకుండా కెప్టెన్ పై కోపంతో మిగిలిన వారు అవతలి వారితో కుమ్మక్క అయితే ఇంక చేసేదేముంది పట్టాలెక్క రైలు కూడా పట్టాలు తప్పితే ఎలా ఉంటుందో పరిస్థితి అలా ఉంటుంది. ప్రస్తుతం రాజంపేట టిడిపిలో పెద్దిలాగ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు రాజంపేట టిడిపిని ఒక్క తాటిపై తీసుకువచ్చి పట్టాలెక్కించి పరుగులు పెట్టించాలని 24 గంటలు రాజంపేటలో అందుబాటులో ఉంటూ ముందుకు వెళుతుంటే సొంత టీం సభ్యులే అవతల టీం కు లాభం కలిగించేలా టిడిపి రైలు పట్టాలెక్కకుండా ఎక్కడపడితే అక్కడ పట్టాలు లాగేస్తున్నారు. మరి రాజకీయాలలో ఎవరైనా విపక్షాలను ఎదుర్కోవడం సులువు కానీ స్వపక్షంలోనే విపక్షంలా తయారై ప్రతినిత్యం అడ్డుపడుతుంటే మరి ఆ టీం కెప్టెన్ కొత్త సభ్యులైన ఎన్నుకోవాలి లేదా టీం మేనేజ్మెంట్ గెలవకూడదు అందుకునే వారికి టాటా బాయ్ బాయ్ చెప్పి కొత్త సభ్యులు నైనా సెలెక్ట్ చేయాలి. మరి రాజంపేట టిడిపిలో జరుగుతున్న ఈ విచిత్ర రాజకీయ చదరంగంలో పెద్దిలాగ ఎన్ని అవమానాలు ఎదురైనా, ఎంతమంది నమ్మకద్రోహం చేస్తున్న, ఎంతమంది అవకాశవాద రాజకీయాలు ఇలా ఉంటాయి అని నిరూపిస్తున్న, వ్యక్తిగత హసనం చేస్తున్న, అసత్య ఆరోపణలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతను లక్ష్యాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అని నిత్యం రాజంపేట టిడిపి ఇన్చార్జ్ ముందుకు వెళ్తున్నారు.

**మంచితనం చేతకానితనమవుతుందా?**

ఎంతోమంది విద్యార్థులకు విద్య నేర్పించిన విద్యావేత్త నేడు అసత్య ఆరోపణల మధ్య ప్రజాసేవ చేసేందుకు ఇబ్బందులు పడుతూనే ముందుకు వెళ్తున్నారు. మంచితనం చేతగానితనం అవుతుందని, మర్యాద ఇవ్వడం మహా పాపమని, అంతా మనవాళ్లే అనుకుంటే ఎలా ఉంటుందో పూర్తిగా అర్థం అయ్యేలా తన వద్ద సహాయం పొందిన వారే నేడు ఎలాగైనా కించపరచాలని చూస్తున్న పార్టీ ఆదేశాలు పార్టీ ప్రయోజనాలే లక్ష్యంగా అన్ని ఓర్చుకుని తన లక్ష్యం, పార్టీ ప్రయోజనం ముఖ్యమనుకొని పనిచేస్తున్న టిడిపి ఇన్చార్జి పై అధిష్టానానికి సంపూర్ణ నమ్మకం ఉంది. ఎందుకంటే చమర్తి అనే వ్యక్తి వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకొని ఎంతో కష్టపడ్డారు. పార్టీ నిర్ణయాలను అమలు చేస్తూ, పార్టీ కోసం ఆయన చేసిన అనేక కార్యక్రమాలు అందరికీ తెలిసినవే. పార్లమెంట్ అధ్యక్షుని తర్వాత అసెంబ్లీ ఇన్చార్జిగా అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను చేపట్టిన రోజు నుండి నేటి వరకు నెలలో 30 రోజులు నియోజకవర్గంలోనే ఉంటూ పని చేస్తున్నారంటే చమర్తి నిబద్ధతకు ఆయన పనితీరే నిదర్శనం. మొత్తానికి పెద్ద సినిమాలో తమ గ్రామ ఉనికి కోసం హీరో ఎలాగైతే అనేక అవమానాలు, నష్టాలు, కష్టాలు భరించాం అలాగే రాజంపేట నియోజకవర్గంలో టిడిపి విజయం కోసం టిడిపి ఇన్చార్జ్ చమర్తి కూడా తన జీవితంలో ఎప్పుడు పడని మాటలు, అసత్య ఆరోపణలు, కుట్రలు కుతంత్రాలు ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకు వెళ్తున్నారు.









# వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలపై ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు శిక్షణ

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట ఏపీ మోడల్ పాఠశాలలో తిరుపతి జిల్లా భూసార పరీక్ష కేంద్రం, జిల్లా వనరుల కేంద్రం మరియు మండల వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భూసార పరీక్షల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి పి. పరమేశ్వరి భూసార పరీక్షల కోసం మట్టి సేకరణ విధానం, నమూనాలు సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కుముదా కీర్తి భూసార పరీక్షల అవసరం, భూమి సారాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరించారు.మండల వ్యవసాయ అధికారి ఎస్. ప్రవీణ్ మాట్లాడుతూ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని, పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో 8వ, 9వ తరగతి విద్యార్థులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలా శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కడప టూ టౌన్ ఎస్ఐగా మోహన్ కుమార్ గౌడ్ బాధ్యతలు

**కడప జూలై 22 (ప్రజా సీమ);**



కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా జె. మోహన్ కుమార్ గౌడ్ బుధవారం ఉదయం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్‌కు చెందిన ఆయన పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో సమర్థవంతంగా సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారు. గతంలో రిమ్స్ పోలీస్ స్టేషన్ తో పాటు కడప తాలూకా పోలీస్ స్టేషన్‌లో కూడా ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇటీవల కడప తాలూకా పోలీస్ స్టేషన్ నుంచి వీఆర్‌కు వెళ్లిన ఆయన, అక్కడి నుంచి బదిలీపై కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నియమితులై బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతన ఎస్ఐ జె. మోహన్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ, చట్టం ముందు ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, అనుమానాస్పద ఘటనలు లేదా వ్యక్తుల గురించి వెంటనే సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మూడో రోజు కొనసాగిన దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

## - మద్దతు ప్రకటించిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి

రాజంపేట,ప్రజా సీమ

గత రెండు రోజులుగా జరుగుతున్న రాజంపేట దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ కార్యక్రమం మూడో రోజుకు చేరింది. బుధవారం దస్తావేజు లేఖరుల పెన్డౌన్ కార్యక్రమంలో పట్టణ దస్తావేజు లేఖరులు రైటర్ లందరూ సమ్మెలో పాల్గొని జీవో నెంబర్ 369 ని విరమించాలని నినాదాలు చేశారు. ఈ పెన్ డౌన్ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం గౌరవ సలహాదారులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఈ జీవో నెంబర్ 329 ని ప్రవేశపెడితే లక్షలాదిమంది జీవనోపాధి కోల్పోతారని తమ పూర్వికులు నుండి ఈ వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నామని మా పొట్టు కొట్టుదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆకే పార్టీ అమర్నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్ర విచిత్రమైన జీవో లను అమలు చేస్తూ లక్షల మంది రైటర్ల జీవనోపాదులకు దెబ్బతీస్తున్నారని, రైటర్లు వృత్తికి అడ్డుపడితే ప్రభుత్వానికి కోట్లు రూపాయలు నష్టం వాటిల్లుతుందని అది ప్రభుత్వం గమనించుకోవాలన్నారు. అలాగే చిట్వేలి రియల్టేటర్ షేక్ అబ్దుల్లా దస్తావేజు లేఖరులు చేస్తున్న పెన్ డౌన్ కార్యక్రమానికి మద్దతు తెలిపి దస్తావేజు లేఖరులను శాలువ, పూలమాలలతో సత్కరించారు.



# రీ సర్వేపై సర్వేయర్లతో జాయింట్ కలెక్టర్ సమీక్ష

సిద్దవటం ప్రజా సీమ

సిద్దవటం మండలంలో జరిగిన రీ సర్వేపై మండలంలోని సర్వేయర్లతో జాయింట్ కలెక్టర్ నిధి మీనా సమీక్షించారు. సిద్దవటం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాయింట్ కలెక్టర్ ను తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ మాధవి లత లు పూలమొక్కతో స్వాగతించారు. అలాగే అన్ని శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.



# భళా పోలీస్,,

## ట్రాఫిక్ పై పోలీసుల కొత్త విధానం

## మైకుల ద్వారా ట్రాఫిక్ క్లియర్

## చిట్వేలి ఎస్షై వినోద్ కుమార్ ఆధ్వర్యంలో చర్యలు

చిట్వేలి (ప్రజా సీమ)

ఎప్పుడు లేని విధంగా చిట్వేలి పట్టణంలో ట్రాఫిక్ కొత్త విధానాన్ని జిల్లా ఎస్పీ డివిజనల్ డిఎస్పి వారి ఆదేశాల మేరకు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చూసేందుకు కొత్త విధానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. చిట్వేలి ఎస్పై వినోద్ కుమార్, వెల్లడించారు. బుధవారం, చిట్వేలి పట్టణంలో కరెంట్ స్తంభాలకు మైకులు అమర్చి వైర్లెస్ మైకు ద్వారా సుమారు 500 మీటర్లు వినిపించేలా మైకులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎస్పై వినోద్ కుమార్ ,మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు నిలబడే విధానానికి రాకపోకలకు అంతరాయం లేకుండా ద్విచక్ర వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపకుండా ఆటోలు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని మా సిబ్బంది ఉదయం రెండు గంటలు సాయంత్రం రెండు గంటలు ట్రాఫిక్ పై ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. బస్టాండ్ పరిధిలో ఉన్న దుకాణదారులు ప్రధాన రహదారి వైట్ లైన్ లోపల బైకులు పెట్టుకునేలా దుకాణదారులు చొరవ చూపాల్సి ఉందని వారిని కోరారు. ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ బైకులు ఆపిన ఆటోలు ఆపిన వైర్లెస్ మైకు ద్వారా హెచ్చరించడంతోపాటు స్పందించకపోతే అటువంటి వాహనాలపై చలానా తప్పనిసరి విధిస్తామని కూడా హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందని తద్వారా బస్టాండ్ పరిధిలో రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ ప్రభుత్వ విధానాలతో రాజ్యాంగానికి ముప్పు

## - రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆగ్రహం

మదనపల్లె (ప్రజా సీమ) :

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు,లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడం హేయమైన చర్యని

కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సీనియర్ నాయ కులు ఎస్.రెడ్డీ సాహెబ్ తీవ్రంగా ఖండించారు.బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణం,ఇందిరా నగర్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకులకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కోరుతూ విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాటం చేయడం,వారికి కాంగ్రెస్ పార్టీ మద్దతునివ్వడం తప్పా అని ప్రశ్నించారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు,పరీక్ష నిర్వహించడంలో జరిగిన వైఫల్యాలను ప్రశ్నిస్తూ,కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ పార్లమెంటు వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.వారికి సంఘీభావంగా దేశ ప్రదాన మంత్రి ఇంటివద్ద రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ ఎంపీలు,ఇండియా కూటమి పక్షాలు నిరసన వ్యక్తం చేస్తే సహించలేక వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజల హక్కులను హరించడ మేనన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని,ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేయడం,లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానపర చడమేనని తెలిపారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం,విమర్శిస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం బిజెపి పాలనలో నిత్యకృత్యంగా మారిందని



ఎద్దేవా చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో విభిన్న అభిప్రాయాలను గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం,నిరంకుశ ధోరణితో వ్యవహరిం చడం సరికాదని హితవు పలికారు.దేశ

రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్యాన్ని ,ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఎన్డీయే నాయకత్వంపై నిరుద్యోగ యువతలో తీవ్ర వ్యతిరేకత వస్తోందని గుర్తు చేస్తూ గతంలో శ్రీలంక,నేపాల్,బంగ్లాదేశ్ దేశాలలో జరిగిన ఘటనలే మనదేశంలో కూడా చూస్తున్నామని దానికి బిజెపి పాలనే కారణమన్నారు.ఇప్పటికైనా బిజెపి పాలకులు ప్రజల హక్కులకు విలువ ఇచ్చి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో తక్షణమే రాజీనామా చేయించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి,విశ్రాంత ఎంఈఓ బండపల్లి ఈశ్వరయ్య,టౌన్ మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ పీర్,సోమశేఖర్,ఈశ్వరమ్మ,మహమ్మద్ అలీ,ఖాసీం వలి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులా.. రౌడీలా..?

## పాత్రికేయులను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## రాజంపేట ప్రెస్ క్లబ్

రాజంపేట ,ప్రజా సీమ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ దేశవ్యాప్తంగా అనేక సమస్యలపై పోరాటం చేసి దివ్యాంగుల పెన్షన్లతోపాటు మరెన్నో సంస్కరణలు తీసుకురాగలిగింది. అయితే మందకృష్ణ ఆశయాలకు తూట్లు పొడుస్తూ రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు ఉద్యమ భావజాలాన్ని పక్కనపెట్టి స్వార్ధ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మూల స్థంభమైనటువంటి పాత్రికేయులపై దౌర్జన్యాలకు దిగుతున్న రాజంపేట ఎమ్మార్పీఎస్ నాయకులు రౌడీలా., ఉద్యమ నేతలా అని రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రశ్నించారు. ఇటీవల స్వార్ధ ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న వ్యవహార శైలిని ప్రశ్నించినందుకు గాను స్థానిక విలేఖరిపై చరవాణి ద్వారా బెదిరింపులకు పాల్పడి చంపుతామని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఏపీయూడబ్ల్యూజే మరియు రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు బుధవారం ఎమ్మార్పీఎస్ నేత చేమూరు వెంకటేష్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు పై కడప జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ రాజంపేటలో ఎంఆర్పిఎస్ నేతల ఆగడాలు ఎక్కువయ్యాయని అన్నారు. కుల సంఘం ముసుగులో సెటిల్మెంట్లు, దందాలకు పాల్పడుతూ సంఘ విద్రోహ శక్తులుగా మారి



మందకృష్ణ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ప్రశ్నించినందుకు పాత్రికేయులపై కూడా దౌర్జన్యాలకు పాల్పడే ందుకు సిద్ధమయ్యారని, కుల సంఘాన్ని అడ్డుపెట్టుకొని ఇటువంటి సంఘ విద్రోహ శక్తులుగా విజృంభిస్తున్న స్థానిక ఎంఆర్పిఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓబులేసు, తాలూకా ఉపాధ్యక్షుడు శివయ్య నాయుడు, కోశాధికారి కార్తీక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీహరి, ప్రెస్ క్లబ్ కోశాధికారి సునీల్, పెయ్యల శివ, సభ్యులు రాయులు, నాగేంద్ర ప్రసాద్, రవి, శీను తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర వచ్చే వరకు రైతులు ఐక్యంగా ఉండాలి.





## సమావేశంలో పిలుపునిచ్చిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్.

## సమావేశంలొ పాల్గొన్న జాయింట్ కలెక్టర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి.

రైల్వే కోడూరు ( ప్రజాసీమ )

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని బొప్పాయి రైతులు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,టీడీపీ యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పలువురు అధికారులు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, బొప్పాయి రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ముఖ్యంగా బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంపై తిరుపతి జిల్లా కలెక్టర్‌తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ ) దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లినట్లు తెలిపారు. రైతులకు కిలోకు రూ. 18 గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.రైతులు ధర కోసం నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో కొంతమంది దళారులు లారీలను పంపించి బొప్పాయి కోతలు చేపట్టేందుకు ప్రయత్నించడం బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటికే సుమారు 20 లారీలు వెళ్లినట్లు సమాచారం ఉందని, వాటిని చెక్‌పోస్టుల వద్ద నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘించిన దళారులపై జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడతామని స్పష్టం చేశారు.రైతులు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తూనే ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. యువనాయలు

ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని, గిట్టుబాటు ధర లభించే వరకు పంటను త్వరగా కోయకుండా రైతులరా ఐక్యంగా నిలబడితే దళారుల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని అన్నారు. రైతుల ఐక్యతే వారి బలమని, అందరూ కలిసి ఉంటే ఎవరూ మోసం చేయలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కూటమి నేతలు, రైతులు పాల్గొన్నారు.

# 1,22,076 మంది తల్లుల ఖాతాలలో తల్లికి వందనం నిధులు జమ

## ఈనెల 24న జిల్లావ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ సమావేశం

## - తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలి

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ) :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా రెండవ ఏడాది జిల్లాలో 1,92,728 మంది పిల్లలకు సంబంధించి 1,22,076 మంది తల్లులు/సంరక్షకుల ఖాతాలో నేడు తల్లికి వందనం నిధులు జమ కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేదరికం చదువుకు అడ్డంకి కారాదని,పిల్లలందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈనెల 24న జిల్లా వ్యాప్తంగా 2,259 పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతోందన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఎంతో కీలకమని,ఇందులో భాగంగా నిర్వహించే మెగా పిటియం కార్యక్రమంలో తల్లిదండ్రులు,విద్యార్థులు ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.24వ తేదీ ఉదయం 9 గంటలకు తల్లిదండ్రులు దాతలు పాత విద్యార్థులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులకు అధికారులకు ఘనస్వాగతం,తల్లిదండ్రులు విద్యార్థులతోపాటు తరగతి గదిలో కూర్చోవడం,ఫోటో కార్నర్ సెల్ఫీ పాయింట్,దీక్ష మరియు లీప్ యాప్ కోసం హెల్ప్ డెస్క్ నిర్వహణ,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య ముఖాముఖి,విద్యార్థుల విద్యా ప్రగతిపై చర్చిస్తారు.ప్రదర్శనలు మరియు ఫోటో గ్యాలరీ సందర్శన,తల్లిదండ్రులకు పోటీల నిర్వహణ,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రధాన వేదిక చేరుకోవడం,మెగా పేరెంట్ టీచర్ ప్రధాన ఉద్దేశంపై కార్యక్రమం నిర్వహణ,చివరిగా హాజరైన వారందరికీ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం.తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు-విద్యార్థుల మధ్య మరింత ఆత్మీయత,భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి,అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్,డిప్యూటీ విద్యాశాఖాధికారులు సమన్వయంతో మండల విద్యాశాఖ అధికారులు,ప్రిన్సిపాల్స్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మెగా పీటీఎం-4.0కు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రజాసీమ

# మహిళల ఆర్థిక సాధికారతకు 'మన డబ్బులు






## - మన లెక్కలు' యాప్ ఉపయోగకరం: డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు

కాకినాడ జిల్లాప్రజా సీమ ప్రజా సీమ

ప్రజా సీమపెద్దాపురం, మహిళా సంఘాల పొదుపు లెక్కలను పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మన డబ్బులు -- మన లెక్కలు' మొబైల్ యాప్ మహిళల ఆర్థిక సాధికారతకు ఎంతో దోహదపడుతుందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు.బుధవారం సామర్లకోట, పెద్దాపురం పట్టణాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన డబ్బులు -- మన లెక్కలు' అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు పొదుపు చే ప్రతి రూపాయి వివరాలు, సంఘాల లావాదేవీలు, ఖాతాల సమాచారం తమ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులో ఉండేలా ఈ యాప్‌ను రూపొందించిందని తెలిపారు.ఈ యాప్ ద్వారా పొదుపు ఖాతాల వివరాలు, రుణాల సమాచారం, నెలవారీ లావాదేవీలు, చెల్లింపులు, నిల్వలు వంటి వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవచ్చని చెప్పారు. దీంతో లెక్కల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు పొరపాట్లకు అవకాశం తగ్గి, మహిళల్లో డిజిటల్ అవగాహన మరింత పెరుగుతుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మెప్మా అధికారులు, సిబ్బంది, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అభినందించారు. మహిళా సంఘాల సభ్యులంతా ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా మెప్మా పీడీ శైలజ, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సామర్లకోట-- పెద్దాపురం జనసేన పార్టీ అధ్యక్షుడు దొమ్మేటి శ్రీనివాస్ (సరోజ్ వాసు), పోలమరశెట్టి సత్తిబాబు, కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, పిట్టా జానకిరామారావు, కూటమి నాయకులు, అధికారులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద రజక కుటుంబానికి డాక్టర్ అప్పినపల్లి బాసట

## - ఉచిత కంటి శస్త్రచికిత్సతోపాటు ఆర్థిక సహాయం

మదనపల్లె (ప్రజా సీమ)

: మదనపల్లె లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఆర్థిక ఇబ్బందులు,అనారోగ్యంతో ఉన్న పేద రజక కుటుంబానికి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అండగా నిలిచి దాతృత్వాన్ని చాటుకున్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట చెందిన కె.వెంకటరమణ,ఆయన భార్య కె.నాగమణిలు ఆర్థిక ఇబ్బందులతోపాటు అనారోగ్యం,కంటి చూపు మందగించి కులవృత్తిని చేసుకోలేని పరిస్థితుల్లో స్థానికులు ఇచ్చిన సమాచారంతో వారు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని సంప్రదించారు.వారి సమస్యపైన వెంటనే స్పందించిన భాస్కరాచారి మదనపల్లె లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు సొంత ఖర్చులతో వారికి కంటి ఆపరేషన్ చేయించారు.దోబి వృత్తిని చేసు కుంటు,కుటుంబాన్ని పోషించుకుంటున్న వెంకట రమణ,అతని భార్య నాగమణిలు ఇరువురు అనారోగ్యం కారణంగా జీవనోపాదికి దూరమై ఆర్థిక ఇబ్బందులతో వున్న విషయాన్ని గుర్తించి వారికి అండగా నిలిచి,కంటి ఆపరేషన్ చేయించడమే కాకుండా ఆర్థికంగా తాను ఉన్నానంటూ ధైర్యం చెప్పి భరోసానిచ్చారు.ఈ సందర్భంగా వెంకటరమణ నాగమణి దంపతులు అప్పినపల్లి భాస్కరాచారికి కృతజ్ఞతలు తెలిపారు.



# పార్టీ వ్యతిరేకులపై రాష్ట్ర అధ్యక్షునికి ఫిర్యాదు

## స్థానిక ఎన్నికల దృష్ట్యా కఠిన నిర్ణయాలపై హామీ

రాజంపేట (ప్రజాసీమ)

రాజంపేట నియోజకవర్గంలో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ, పార్టీ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్న నాయకులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ గారిని విజయవాడలో కలిసి కోరారు.నాయకులు మాట్లాడుతూ, 2019 సాధారణ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేయని వారు, 2024 ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించని వారు, తాజాగా జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని స్పష్టం చేశారు.పార్టీ జెండాను మోస్తున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుండగా, పార్టీకి నష్టం కలిగించే వారికి ప్రాధాన్యం లభించడం శ్రేణుల్లో అసంతృప్తికి దారితీస్తోందని నాయకులు రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు రాజీపడకుండా నిర్ణయాలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.నాయకుల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వారు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పార్టీ అధిష్ఠానం స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేయడం, క్రమశిక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన వైఖరి అవలంబించడం తప్పనిసరి అని నాయకులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.





# గొల్లప్రోలు మండలంలో దోసకాయ విత్తనాల ఫిర్యాదుపై ఉద్యాన శాఖ తక్షణ చర్య





కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు గ్రామానికి చెందిన ఐదుగురు రైతులు 20-07-2026న =చీవీ-1 దోసకాయ విత్తనాల నాణ్యతపై ఫిర్యాదు చేయగా, ఉద్యాన శాఖ వెంటనే స్పందించి అదే రోజు క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభించింది.హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీ వై. సోమరాజశేఖర్, వ్యవసాయ అధికారి శ్రీ కె.వి.వి. సత్యనారాయణతో కలిసి రైతుల పొలాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. రైతులైన శ్రీ మొగలి వీరబాబు, జ్యోతుల వీరబాబు, మొగలి దొరబాబు, మాడేపల్లి చిట్టిబాబు, మొగలి లోవరాజులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఈ విషయాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీమతి పి. స్వాతి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఉన్నతాధికారులకు నివేదించారు. అలాగే డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులకు శాస్త్రవేత్తల బృందాన్ని పంపించాలని అధికారికంగా లేఖ పంపించారు.విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తల బృందం వచ్చిన అనంతరం శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ ఆఫీసర్, వ్యవసాయ అధికారి సభ్యులుగా సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నారు. ఈ పరిశీలనలో విత్తన సంస్థ ప్రతినిధులు, బాధిత రైతులు కూడా పాల్గొనడంతో విచారణ పూర్తి పారదర్శకంగా నిర్వహించబడుతుంది.
పరిశీలన సందర్భంగా పొలం పరిస్థితులు, విత్తన నమూనాలు, దోసకాయ కాయల నమూనాలు, దిగుబడి, రక లక్షణాలు (వెరైటల్ క్యారెక్టర్స్ )తో పాటు ఇతర సాంకేతిక అంశాలను శాస్త్రీయంగా పరిశీలించి తుది నివేదిక సమర్పిస్తారు. ఆ నివేదిక ఆధారంగా సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీ వై. సోమరాజశేఖర్ మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాల పరిరక్షణే ఉద్యాన శాఖ ప్రధాన లక్ష్యమని, సమస్య పరిష్కారానికి అన్ని స్థాయిల్లో వేగంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# పిఠాపురం నియోజకవర్గ సమస్యలపై జనసేన ప్రత్యేక సమీక్ష సమావేశం

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

పిఠాపురం : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే, జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాలూరి ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ ప్రత్యేక ఫీడ్‌బ్యాక్, రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పిఠాపురం టౌన్ జనసేన ఇన్‌చార్జ్ డాక్టర్ వరలక్ష్మి, పిఠాపురం మండల ఇన్‌చార్జ్ వెన్నా జగదీశ్, గొల్లప్రోలు మండల ఇన్‌చార్జ్ జ్యోతుల శ్రీనివాస్, గొల్లప్రోలు టౌన్ ఇన్‌చార్జ్ మామిడాల సూరిబాబు, యు.కొత్తపల్లి ఇన్‌చార్జ్ రావు అక్షయ పాల్గొన్నారు.సమావేశంలో పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలు, రాజకీయ పరిస్థితులు, గ్రామాలు మరియు వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారుల ఆలస్యాన్ని నివారించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు కోరారు.అదేవిధంగా, పిఠాపురం నియోజకవర్గానికి పార్టీ ఇన్‌చార్జి నియామకం కూడా త్వరలోనే పూర్తి కానుందని సమావేశంలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.




# రోడ్ల మరమ్మత్తులపై స్పందించని అధికారులు

## - ఆమరణ దీక్షకు దిగిన సామాజిక వేత్త పి.అయూబ్ ఖాన్

## - సంఘీభావం తెలిపిన విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు

మదనపల్లె (ప్రజా సీమ) :

పుంగనూరు నుండి వెళ్లే ముల్బాగల్ రోడ్డు,రామసముద్రం రోడ్డు చాలా అధ్వానంగా తయారయ్యాయి.దీనిపై సంబందిత అధికారుల దృష్టికి అనేక పర్యాయాలు తీసుకెళ్లినప్పటికీ స్పందించక పోవడంతో సామాజిక వేత్త పి.అయూబ్ ఖాన్ బుధవారం ఆమరణ దీక్షకు పూనుకున్నారు.విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పుంగనూరు సీనియర్ నాయకులు,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు,ఆమరణ దీక్షలో కూర్చున్న సామాజిక వేత్త పి.అయూబ్ ఖాన్,బిజెపి నాయకులు నానబాల కుమార్,నాగరాజ,రామకృష్ణ,వెంకటరమణలకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ అధికారులతోపాటు పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు దృష్టికి రోడ్ల దుస్థితి విషయాన్ని తీసుకువెళ్లి త్వరతగతిన రోడ్లను అభివృద్ధి చేయించడానికి కృషి చేస్తామని తెలిపారు.కూటమిలో భాగస్వాములైన బిజెపి అభిప్రాయాలను గౌరవించి పరిగణలోకి తీసుకోవాలని,కావున త్వరితగతిన సమస్య పరిష్కారానికి చొరవ చూపేలా ప్రయత్నం చేస్తామన్నారు.రోడ్లు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ విషయాన్ని స్థానిక నాయకులతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అప్రోచ్ బాషా,కె.నవీన్ కుమార్,రవి కుమార్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.




# జూలై 24న మెగా పీటీఎం 4.1 కార్యక్రమం.

## -ఇబీసీ కాలనీ

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆహ్వానం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణ ,పరిధిలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల నెం.1 (ఇబీసీ కాలనీ)లిలిలో ఈ నెల 24వ తేదీ (శుక్రవారం) ఉదయం 9 గంటలకు మెగా పీటీఎం 4.1 (మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ) కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ సమావేశంలో హాజరు, పాఠశాల అభివృద్ధి, భవిష్యత్ విద్యా ప్రణాళికలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించనున్నారు. అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని వివరించనున్నారు
అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై తమ పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు.



# రాష్ట్ర స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' : ఎమ్మెల్యే బొలిశెట్టి

(ప్రజా సీమ):

రాష్ట్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యాలయంలో ప్రతిరోజు 'జనవాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో బుధవారం 'జనవాణి' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర ప్రక్రియగా జనసేన ప్రధాన కార్యాలయంలో 'జనవాణి' కార్యక్రమాన్ని జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రూపొందించారని అన్నారు. రాజకీయమంటే కేవలం అధికారం కోసం మాత్రమే కాకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారానికి కృషి చేయాలనే పవన్ ఆశయాలను నెరవేర్చే దిశగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి సోమవారం గ్రామాలలో పట్టణాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్. ఎస్.)లలో పరిష్కారం కాని సమస్యలను జనవాణిలో పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సరఫరా,పారిశుధ్య నిర్వహణ,ప్రజారోగ్య పరిరక్షణ,పర్యావరణ పరిరక్షణ తదితర ముఖ్యమైన బాధ్యతలను నెరవేర్చకుండా వైసిపి అరాచక పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. రైతులు, ఎస్సీ ఎస్టీ, బీసీ తదితర వెనుకబడిన వర్గాల ప్రజలు, విద్యార్థులు, మహిళలు ఎన్నో అవస్థల పాలయ్యారన్నారు.గత ప్రభుత్వ అసమర్థ నిర్వాకాలవల్ల రాష్ట్రంలో ప్రజా సమస్యలు కొండల్లా పేరుకుపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన చేపట్టిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్. )ల ద్వారా పెద్ద ఎత్తున ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తుందని తెలిపారు. దీర్ఘ కాలంగా సమస్యలు పరిష్కారం కాకుండా సతమతమయ్యే ప్రజలకు సత్వరమే ఉపశమనం కలిగించి, సమగ్ర పరిష్కారం చూపించాలనే బృహత్తర లక్ష్యంతో జనసేన కార్యాలయంలో నిరంతర ప్రక్రియగా జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ముఖ్య నేతలందరూ దశల వారీగా ఈ జనవాణిలో పాల్గొని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాత్రికేయుడిని బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి..

## అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబుకు ఫిర్యాదు చేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట పట్టణ కేంద్రంలో స్థానిక ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న సునీల్ ను వాట్సాప్ ఫోన్ కాల్ ద్వారా బెదిరించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ఓబులేసు అన్నారు. బుధవారం ఆర్ అండ్ బి అతిథిగృహంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మూల స్థంభమైనటువంటి పాత్రికేయులపై దౌర్జన్యాలకు దిగుతున్న రాజంపేట ఎమ్మార్పీఎస్ నాయకులు రౌడీలా., ఉద్యమ నేతలా అని రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రశ్నించారు. ఇటీవల స్వార్థ ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న వ్యవహార శైలిని ప్రశ్నించినందుకు అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమైన చర్య అని కడప జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబుకు ఫిర్యాదు చేశారు. అనంతరం బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, గౌరవ అధ్యక్షులు రవిచంద్ర ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓబులేసు, తాలూకా ఉపాధ్యక్షుడు శివయ్య నాయుడు, కోశాధికారి కార్తీక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీహరి, ప్రెస్ క్లబ్ కోశాధికారి సునీల్, పెయ్యల శివ, దివాకర్, సభ్యులు రాయులు, ఉదయగిరి కళ్యాణ్, నాగేంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, రవి,జడ శీను, దుర్గయ్య, సుధాకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# గొల్లప్రోలు రంగప్పచెరువులో యువతకు అవగాహన సదస్సు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు, పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండలంలోని రంగప్పచెరువు గ్రామంలో యువతతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి యువకుడు తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్య, ఉపాధి, క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పోలీసు శాఖ తరఫున అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏ సందేహాలున్నా నేరుగా సంప్రదించాలని, యువత విజయమే సమాజ అభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సీఐ సూచనలు ఆసక్తిగా విన్నారు.



# ఘనంగా దివంగత ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు జయంతి

## జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

## ఘన నివాళులు అర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు

(ప్రజా సీమ):

-దివంగత గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు జయంతి సందర్భంగా ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం బుధవారం గోకవరం ప్రెస్ క్లబ్ లో అత్యంత ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, పాత్రికేయులు, అభిమానులు, ప్రజలు, ప్రెస్ క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. ముందుగా రౌతు పండు కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, అధికారులు, పాత్రికేయులు, అభిమాలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ రౌతు పండుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పాత్రికేయుల సంమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. గోకవరం ప్రాంతంలోనివిలేకరులందరి నీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పునాది వేయడంలో, విలేకరులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో ఆయన చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఆయన లేని లోటు పాత్రికేయ సమాజానికి ఎప్పటికీ తీరనిదని భావోద్వేగంతో నివాళు లర్పించారు. దివంగత రౌతు పండు జయంతిని పురస్కరించుకుని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరం నుంచి విచ్చేసిన ప్రముఖ వైద్యులు నిరుపేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. రౌతు పండు



పాత్రికేయ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని నిష్పాక్షిక పాత్రికేయానికి ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. సమాజానికి ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోతాయని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రెస్ క్లబ్ సభ్యుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివంగత రౌతు పండు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇంతకాలం మా కుటుంబం మాత్రమే ఆయనపై అభిమానాన్ని చూపుతుందని భావించాం కానీ ఇప్పుడు అనేక కుటుంబాలలో ఉన్న సభ్యులందరూ కూడా ఆయనను స్మరించుకుంటూ ప్రేమాభిమానాలు చూపడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించి, ఆయన సేవలను చిరస్మరణీయంగా నిలిపేలా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు.

# గొల్లప్రోలు పురపాలక సంఘంలో పారిశుధ్య సేవలకు ఊతం

## మూడు చెత్త సేకరణ ఆటోలు మళ్లీ వినియోగంలోకి

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పురపాలక సంఘంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో మరమ్మతులు పూర్తి చేసిన మూడు చెత్త సేకరణ ఆటోలను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ చర్యతో పట్టణంలో చెత్త సేకరణ ప్రక్రియ మరింత వేగవంతంగా సాగి, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ పి. శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.డి. ఆలీషా, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జే.ఎన్.సి.హెచ్. నీలిమ దీప్తి పాల్గొని ఆటోలను పరిశీలించి, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.



# ఆపరేషన్ లంగ్స్ 4.0 పేరుతో చిరువర్తకుల పొట్టలు కొట్టొద్దు

## -సీఐటీయూ భారీ ర్యాలీ,ధర్నా

(ప్రజా సీమ):

చిరు వర్తకుల ఉపాధికి రక్షణ కల్పించాలని, వారు వ్యాపారం చేసుకుంటున్న ప్రాంతాల్లోనే హాకర్ జోన్లు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జోన్ అధ్యక్షులు డి. అప్పలరాజు, సహాయ కార్యదర్శి పి. రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మధురవాడలో తోపుడు బండ్లు, నేలపై చిరు వ్యాపారం చేసుకునే కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి జోన్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు. నగరం పాలెం రహదారి నుండి జోనల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, అనంతరం జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డులు, హక్కు పత్రాలు వెంటనే అందించాలని కోరారు. "ఆపరేషన్ లంగ్స్ 4.0" పేరుతో పేద చిరు వర్తులపై దాడులు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రధాన కమిషనర్‌కు నివేదిస్తానని, తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏ. ఆదినారాయణ, వై. ధనుర్జీ, సూర్యారావు, ఎం. లక్ష్మి, పల్లి వరలక్ష్మి, చిన్నమ్మ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# కేదార్లంక గ్రామంలో కాపు ఉద్యమ నేత,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కు ఘన నివాళులు.

(ప్రజా సీమ):

కపిలేశ్వరపురం మండలం కేదార్లంక గ్రామంలో దివంగత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నకుఎంపిటిసి యర్రంశెట్టి నాగేశ్వర రావు, పోలిశెట్టి గణేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా జోహార్లు అర్పించారు. ముద్రగడ చిత్ర పటానికి పార్టీ రహితంగా పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిత్య పోరాట యోధుడు ముద్రగడ పద్మనాభం అని మాజీ సర్పంచ్ వీధి వెంకట రెడ్డి,ఎంపిటిసి యర్రంశెట్టి నాగేశ్వర రావు, పోలిశెట్టి గణేష్ లు కొనియాడారు. ముద్రగడ చేసిన ఉద్యమాలు వలన కాపులు రాయితీ పై కార్పొరేషన్ ఋణాలు , కాపు విద్యార్థులు ఉపకార వేతనాలు పొందారని పేర్కొన్నారు. మాటకు కట్టుబడే స్వభావం కలిగిన ముద్రగడ పద్మనాభం అనేక సందర్భాలు లో తన పదవులకు తృణప్రాయంగా త్యజించారని స్పష్టం చేశారు. ముద్రగడ మరణంతో కాపుల గొంతు మూగబోయిందని నాయకులు అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీధి వెంకట రెడ్డి,ఎంపిటిసి యర్రంశెట్టి నాగేశ్వర రావు, పోలిశెట్టి గణేష్, పోలిశెట్టి బ్రహ్మయ్య, యర్రంశెట్టి సత్తి బాబు, యర్రంశెట్టి నాగు,మద్దింశెట్టి దొరబాబు, వీధి గంగాధర రావు, వీధి రాజు, వీధి శ్రీనివాస్ రావు, దూలం ఆనంద రావు, అన్యం షేట్ అధిక సంఖ్యలో ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.



# నందలూరు సివిల్ కోర్టు ఏజీపీగా వి.వినయ్‌కుమార్

రాజంపేట (ప్రజా సీమ):



కడప జిల్లా నందలూరు నందలూరు సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా వి. వినయ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వి. వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు న్యాయ సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

ప్రజాసీమ

# మట్టి నమూనాల సేకరణ, పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

(ప్రజా సీమ):

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆత్మ మరియు వ్యవసాయ శాఖ సంయుక్త పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య తెలిపారు. కరప గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పీకేవీ లక్ష్మి పాల్గొని, మట్టి నమూనాల సేకరణ, వాటిని పరీక్షించే విధానాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ?ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, ప్రస్తుతం ఆశించిన స్థాయిలో పంట దిగుబడులు సాధించాలంటే భూసార పరీక్షలు నిర్వహించి, నేలలోని పోషకాలకు అనుగుణంగా ఎరువులు వాడటం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సేకరించిన మట్టి వివరాలను మొబైల్ ఆధారిత డిజిటల్ వ్యవస్థలో ఆన్‌లైన్ నమోదు చేసే పద్ధతిని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ సహాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్లకు ఇండక్షన్ స్టవ్ లు అందజేత

(ప్రజా సీమ):

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం ప్రాజెక్ట్ లోని దొరమామిడి అంగన్వాడి సెక్టర్.లో వై.వెంకటలక్ష్మి ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో 22 అంగన్వాడి సెంటర్లకు ఇండక్షన్ స్టవ్ లు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ ఇండక్షన్ స్టవ్ ను ఏ విధంగా ఉపయోగించాలి అనే ట్రైనింగును స్టెప్ బై స్టెప్ డేమో ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో కొన్ని నెలల క్రితం గ్యాస్ సిలిండర్లు కొరత వల్ల చాలా ఇబ్బందులు పడే వాళ్ళమని అన్నారు. ఇప్పుడు గవర్నమెంట్ వారు అంగన్వాడి కేంద్రాలకు ఈ ఇండక్షన్ స్టవ్ లు సరాపర చేయడం వల్ల పిల్లలకు వంట కు ఇబ్బంది లేకుండా ఉందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏలేశ్వరం పట్టణంలో ముద్రగడ పద్మనాభం మృతిపై సంతాప సభ

## సందర్భంగా భారీ అన్నదానం

(ప్రజా సీమ):

కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలో మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం మృతిపై ఏలేశ్వరం పట్టణ వైసిపి శ్రేణులు సంతాప సభ నిర్వహించారు.
పార్టీ పట్టణ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావు అధ్యక్షతన చేపట్టిన ఈ సంతాప సభలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్, జిల్లా కార్యదర్శి ,సుంఖర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, పాల్గొన్నారు,ముందుగా స్వర్గీయ ముద్రగడ పద్మనాభం చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు, జోహార్ ముద్రగడ అంటూ నినాదాలు చేపట్టారు.ఈ సంతాప సభలో పలువురు ముద్రగడ అభిమానులు ప్రసంగించారు, ఆయనతో ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ముద్రగడ సంతాపం సందర్భంగా సుమారు 3000మందికి అన్నదానం చేపట్టారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. నీతి నిజాయితీ గల నాయకులలో ముద్రగడ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు, పేద ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి ప్రజల పక్షాన పోరాడిన నాయకుడు ముద్రగడ పద్మనాభం అని అన్నారు, అలాంటి మహానేత మరణం తీరని లోటని తెలిపారు, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అన్నం పెట్టే మహానేత ముద్రగడని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బులిపే దేవి,నాయకులు ఇజ్జనగిరి ప్రసాద్, బీసెట్టి అప్పలరాజు, కోరాడ ప్రసాద్, గుమ్మలూరి వెంకటరమణ, వాగు బలరాం, పైలా అబ్బ, నోమ్స్ మధు, మార్కొండ శేషాచార్యులు, ఎండి అధికార్, అలమండ మధు, రాచర్ల రమేష్, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు,ముద్రగడ అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు,





# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి బిబిబి ట్రాఫిక్ సీఐ రమేష్.

(ప్రజా సీమ):

విద్యార్థులు చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని కాకినాడ ట్రాఫిక్-1సర్కిల్ ఇన్స్పెక్టరు ఎన్ లక్ష్మీ రమేష్ పేర్కొన్నారు. స్థానిక జగన్నాధపురం రవీంద్ర భారతి పాఠశాలలో బుధవారం విద్యార్థులు- నాయకత్వ లక్షణాలు అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందించారు. ఈ సందర్భగా నాయకత్వ ప్రాముఖ్యత, లక్షణాలు విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలు, ఇతర సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. రవీంద్ర భారతి విద్యాసంస్థల చైర్మన్ ఎంఎస్ మణి మాట్లాడుతూ విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి అంకితభావం, శ్రేష్టత నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలు కలిగి ఉండాలని తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇంచార్జ్ వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొని నూతన నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విద్యార్థులలో క్రమశిక్షణ నైతిక విలువలను బాధ్యతలను పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి వెంకటేష్, ఉత్తమ చంద్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలనపై డోర్ టు డోర్ సర్వేను విజయవంతం చేయాలి.. ఎమ్మెల్యే దాట్ల

(ప్రజా సీమ):

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి సమావేశం బుధవారం ముమ్మిడివరం శాసనసభ్యుల కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఈ నెల 27వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించనున్న ఇంటింటికీ (డోర్ టు డోర్) సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వ విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను సమర్థవంతంగావివరించాని సూచించారు.అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో వివిధ అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా అంశాలను ఆన్‌లైన్ తీర్మానాల రూపంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,చెల్లి వివేకానంద,నియోజకవర్గ పరిశీలకురాలు సుంకర పావని, ఇతర ముఖ్య నాయకులు,



# జాతీయ జెండా దినోత్సవం ఘనంగా నిర్వహించిన. బిజెపి కార్యకర్తలు

(ప్రజా సీమ):

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన జాతీయ జెండా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ రావు ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.1947 జులై 22న భారత రాజ్యాంగ సభ మన త్రివర్ణ పతాకాన్ని భారత జాతీయ జెండాగా అధికారికంగా ఆమోదించిందని,అప్పటి నుండి మన జాతీయ జెండా దేశ స్వాతంత్ర్యానికి,ఐక్యతకు, సార్వభౌమత్వానికి,త్యాగానికి ప్రతీకగా నిలిచిందని సతీష్ రావు సతీష్ రావు తెలియజేశారు. పింగళి వెంకయ్య రూపొందించిన మన జాతీయ జెండా త్రివర్ణ పతాకంలో కాషాయం ధైర్యం, త్యాగానికి,తెలుపు శాంతి, సత్యానికి,ఆకుపచ్చ అభివృద్ధి, శ్రేయస్సుకు ప్రతీకలని,మధ్యలోని అశోక చక్రం ధర్మాన్ని, న్యాయాన్ని, నిరంతర ప్రగతిని సూచిస్తుంది అని సతీష్ రావు పేర్కొన్నారు.జాతీయ జెండాను గౌరవించడం ప్రతి భారతీయుడి పవిత్ర బాధ్యతని మన త్రివర్ణ పతాకం స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేస్తూ,జాతీయ ఐక్యతను కాపాడుతూ,భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుదాని మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ తదితర బిజెపి నాయకులు పిలుపునిచ్చారు.



## ఆరవ వార్డులో త్రాగునీటి సరఫరాకు అంతరాయం

(ప్రజా సీమ):



గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ మధురవాడ జోన్ పరిధి ఆరవ వార్డులో ఈ నెల 24న త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని జీవీఎంసీ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్-1 సుధాకర్ తెలిపారు.కొమ్మాది పంప్‌హౌస్ వద్ద ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం కొమ్మాది పంప్‌హౌస్ వద్ద త్రాగునీటి పంపింగ్‌ను నిలిపివేయనున్నామన్నారు. దీంతో రిక్షా కాలనీ, వైభవ్ నగర్, రేవళ్ళపాలెం, బక్కన్నపాలెం, పి.ఎం.పాలెం, లక్ష్మీవాణిపాలెం, అశోక్ నగర్, పి.ఎం.పాలెం ఎల్.ఐ.జి, ఎం.ఐ.జి, ఆర్.హెచ్. కాలనీ, కే-1, కే-2, కే-3, ఎం-1 హౌసింగ్ కాలనీలు, అమరావతి కాలనీ తదితర ప్రాంతాలు ప్రభావితమౌతాయని తెలిపారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి సహకరించి అత్యవసర నీటి అవసరాల కోసం ప్రత్యామ్నాయంగా నీటి ట్యాంకర్ల కోసం అసిస్టెంట్ ఇంజనీర్, మధురవాడ జోన్ - 77299 95960 లేదా 6వ వార్డు ఇన్‌చార్జి ఏ.ఈ. 82976 52049 చరవాణులకు సంప్రదించవచ్చని సూచించారు.

# ముకుందర్ గడ్డలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాలతో చర్యలు

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం ముకుందర గడ్డ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగాయి. స్థానిక ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న ఇన్చార్జ్ ఆశయానికి అనుగుణంగా మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా డ్రెయిన్లలో పేరుకుపోయిన వ్యర్థాలను, వీధుల్లోని చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ?ఈ మొత్తం పారిశుద్ధ్య కార్యక్రమాన్ని యూనిట్ ఇన్చార్జ్ మహమ్మద్ అలీ స్వయంగా దగ్గరుండి చేపించడం జరిగింది. మున్సిపల్ అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ. కాలువలలోని పూడికతీత పనుల నుంచి రోడ్లపై ఉన్న భారీ చెత్తను యంత్రాల ద్వారా తొలగించే వరకు ప్రతి ఒక్క పనినీ ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. మహమ్మద్ అలీ చొరవతో పనులు శరవేగంగా పూర్తి కావడం పట్ల, కాలనీ వాసులకు మురికి నుంచి ఉపశమనం లభించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు, ఇన్చార్జ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.





# గూడరేవుపల్లి పంచాయతీలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్ -- రూ.18,880 నగదు, 5 సెల్‌ఫోన్లు, మోటార్‌సైకిల్ స్వాధీనం

పీలేరు ప్రజాసీమ:

అన్నమయ్య జిల్లా గూడరేవుపల్లి పంచాయతీ పరిధిలోని రామ నాయక్ తండాలో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించగా, పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.18,880 నగదు, 5 సెల్‌ఫోన్లు మరియు ఒక మోటార్‌సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.చట్టవిరుద్ధమైన పేకాట, జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ లోకేష్ ప్రజలకు సూచించారు.

# నారాయణ స్కూల్, తాడేపల్లిగూడెంలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ

(ప్రజా సీమ):

తాడేపల్లిగూడెంలోని నారాయణ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ సెరిమనీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన ఐకాన్ లీడర్ శ్రీ బోలిశెట్టి రాజేష్ మరియు ఎం.ఈ.ఓ. శ్రీమతి పి. ఎం. కె. జ్యోతి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి నాయకులకు బ్యాడ్జ్‌లను అందజేసి అభినందించారు. అనంతరం నూతన విద్యార్థి నాయకులను సత్కరించి, వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన శ్రీ బోలిశెట్టి రాజేష్ నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వ్యవహారం, సేవాభావం వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి నాయకులని, విద్యతో పాటు నాయకత్వ నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.ఎం.ఈ.ఓ. శ్రీమతి పి. ఎం. కె. జ్యోతి విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పాఠశాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీ.జీ.ఎం పి.రామిరెడ్డి , ఆర్ ఐ బి. సురేష్ ప్రిన్సిపాల్, ఏ. యాన్సీ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముద్రగడ పద్మనాభం కుమారులను పరామర్శించిన

## పప్పుల రామారావు. కావలి నాని పాల రాంబాబు

(ప్రజా సీమ):

ఇటీవల కాపు ఉద్యమ నేత మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న నరసాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాకినాడ జిల్లా కిర్లంపూడి వారి గ్రామంలో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి వారి సమాధి వద్ద నివాళులు అర్పించి వారి, అనంతరం వారి కుమారులు ముద్రగడ బాలు, గిరిబాబులను పరామర్శించారు అనంతరం వారు నరసాపురం నిగిరి, పోతుల రమేష్, కొత్తపల్లి బాబి, పులపర్తి ప్రతాప్, కుక్కల రాజు, గుడాల సత్తిబాబు, కంకటాల పెద్దిరాజు, అడ్డాల నరసింహారావు, లక్కు నారాయణరావు, కుడుపూడి శ్రీనివాస్, రంగిశెట్టి ఏసు, సిరిగినీడి వెంకటేశ్వరరావు ఇవన రమేష్, యడ్లపల్లి హ ర్ష, గన్నబత్తుల సందీప్, కున పురెడ్డి నారాయణరావు, పిప్పళ్ళ పాపారావు, ముత్యాల వెంకటరావు, కానుకోనల సాయి కోటిపల్లి గోపాల కృష్ణబళ్ళ మణికంఠ, తదితర రాష్ట్ర జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

ప్రజాసీమ

## వార్తాలి వారాహిగా కొరుపల్లి అమ్మవారు..

## లక్ష నిమ్మకాయలతో విశేష పూజలు

(ప్రజా సీమ):



కరప మండలం కొరుపల్లి శ్రీ కాశీ వారాహి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజైన బుధవారం అమ్మవారు 'వార్తాలి వారాహి' రూపంలో అశ్వాలపై అధిరోహించి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు ఆధ్వర్యంలో అర్చకులు చెరుకూరి సుబ్బన్న, అగస్త్య, శ్రీనివాసరావుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, శాస్త్రోక్తంగా మంత్రపుష్ప పూజలు నిర్వహించారు. ?ఈ వైభవోపేతమైన వేడుకల్లో భాగంగా వారాహి అలంకారంలో ఉన్న కాళీమాతకు లక్ష నిమ్మకాయలతో విశేష పూజలు జరిపారు. ఈ సందర్భంగా అర్చకులు నిమ్మకాయల విశిష్టతను, పూజా ప్రాశస్త్యాన్ని విచ్చేసిన భక్తులకు వివరించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు, అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అమ్మవారికి నిమ్మకాయలు సమర్పించి, వారాహి నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని ప్రతిధ్వనింపజేస్తూ దర్శనాలు చేసుకున్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్

### విద్యార్థులతో కలిసి భోజనం - విద్యా, వసతి, పోషకాహార సౌకర్యాలపై సమీక్ష

(ప్రజా సీమ):

ఎస్సీ కార్పొరేషన్ సమీక్షలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డా. పెద్దపూడి విజయ్ కుమార్ తాడేపల్లిగూడెం సమీపంలోని కడకంట్ల డా. బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువులు, ఆరోగ్యం, వసతి, భోజనం నాణ్యత గురించి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడంతో పాటు స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమై పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో గురుకుల పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థులు చైర్మన్ విజయ్ కుమార్‌కు ఆత్మీయ స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. పాఠశాల యాజమాన్యం కూడా ఆయనను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు



## మాకు జాబ్ కార్డులు ఇప్పించండి మహాప్రభూ..!

### విబిజీ రాంజీ ఉపాధి కూలీల ఆవేదన

(ప్రజా సీమ):

రామసముద్రం మండలంలోని విబిజీ రాంజీ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు జాబ్ కార్డుల జారీ విషయంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని సుమారు ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు తమకు కార్డులు అందలేదని వారు వాపోయారు.జాబ్ కార్డుల కోసం ఉపాధి హామీ కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగినా అధికారులు, సిబ్బంది నుంచి సరైన స్పందన లేదని కూలీలు ఆరోపించారు. జాబ్ కార్డులు లేకపోవడంతో ఉపాధి హామీ పనులకు వెళ్లే అవకాశం కోల్పోతున్నామని, ప్రభుత్వ ఉపాధి అవకాశాలను వినియోగించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.అదేవిధంగా, కొత్త ఇళ్ల నిర్మాణానికి కూడా జాబ్ కార్డు తప్పనిసరిగా అవసరమవుతున్నప్పటికీ, ఇప్పటి వరకు కార్డులు జారీ చేయకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న జాబ్ కార్డులను వెంటనే జారీ చేసి తమ సమస్యను పరిష్కరించాలని ఉపాధి కూలీలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## మూడో రోజుకు చేరుకున్న దస్తావేజు లాకర్ల పెన్ డౌన్

### జివో 396ను ఉపసంహరించుకోవాలంటూ దస్తావేజు లేఖర్లు అమలాపురంలో 3వ రోజు నిరసన





(ప్రజా సీమ):

.
స్థిరాస్తులు మరియు ఆస్తి దస్తావేజుల రిజిస్ట్రేషన్ల సేవలు ప్రయివేటీకరణను రద్దు చేయాలని దస్తావేజు లేఖర్లు, సహాయకులు, టైపిస్ట్ ల నిరసన మూడవ రోజు కొనసాగింది. అమలాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా జి.ఓ. నెం.396 ను నిరసిస్తూ సమ్మెను నిరావహిస్తున్నారు.. ప్రభుత్వం సమస్య పరిష్కరించకపోతే నెల 31వరకూ సమ్మెను కొనసాగిస్తామని సీనియర్ లేఖరి సుబ్బు హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ సేవలు ప్రయివేటికరణ నిలుపుదల చేయాలని, దస్తావేజు లేఖర్లుకి లైసెన్సులు పునరుద్ధించాలని మట్టపర్తి రాము కోరారు.ఎలాంటి వివాదాలు లేకుండా ప్రజలకు రిజిస్ట్రేషన్ తాలుకు సేవలను దస్తావేజు లేఖర్లు తమ తమ తరతరాల అనుభవంతో క్రయ విక్రయ దారులకు తమ సేవలను ప్రజలకు అందిస్తున్నామని గుంటూ ఫణి ప్రసాద్ అన్నారు.బ్రిటిష్ కాలం నాటి నుండి కొనసాగుతున్న దస్తావేజు లేఖర్ల వ్యవస్థను నిర్మూలించాలనే ఉద్దేశాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ 396 జివో కారణంగాప్రజలుకి రిజిస్ట్రేషన్ జాప్యం, సమయం వృథా, మరియు అదనపు సొమ్ములను చెల్లించి నష్టపోవలసిన పరిస్థితులు ఏర్పాడతాయని దస్తావేజు లేఖర్లు తెలియజేశారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లేఖర్లు, సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు , అమలాపురం దస్తావేజు లేఖర్ల సంఘ అధ్యక్షులు జున్నూరి సురేష్, కన్వీనర్ మట్టపర్తి రాము, గౌరవ అధ్యక్షులు గుంటు ఫణిప్రసాద్, కార్యదర్శి పందిరి హరి, జాయింట్ సెక్రటరీ పెద్దిరెడ్డి దుర్గేష్, అలాగే వెదులపల్లి సుబ్బు, గనిశెట్టి బోగిరాజు, అడపా భూషణం, బొర్రా బుజ్జి, కడలి సత్యనారాయణ, దేగల రాజా, గోపాలం, సిరిపల్లి మూర్తి, పృథ్వి శ్రీను, గుమ్మల నరేష్, బంగ్రెడ్డి రాజు, కె.వి. నాగరాజు తదితర లేఖర్లు, సహాయకులు, టైపిస్టులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలను ప్రతి ఇంటికీ చేర్చాలి

### ఈ నెల 27 నుంచి నెల రోజులపాటు డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

(ప్రజా సీమ):

కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన చారిత్రాత్మక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలనను ప్రతి ఇంటికి చేరవేసే లక్ష్యంతో ఈ నెల 27వ తేదీ నుంచి నెల రోజులపాటు నిర్వహించనున్న "కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు" డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా వివరించాలని సూచించారు. అదేవిధంగా ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వారధిగా ప్రతి కార్యకర్త బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ ప్రభుత్వంపై వారి విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో పారదర్శక, ప్రజాకేంద్రీకృత పాలన సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజలకు వివరించాలని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు, పెట్టుబడుల ఆకర్షణ, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను కూడా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు.ప్రజల ఆశయాలే ప్రభుత్వ లక్ష్యం... ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అనే భావనతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉండవిల్లి శివ, రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, గంగవరం మండల అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, క్లస్టర్, కో కస్టర్, బూత్, డివిజన్, వార్డు కమిటీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్త వేరు చేయండి

### గ్రామాలను పరిశుభ్రంగా ఉంచండి: ఎమ్మెల్యే నానాజీ పిలుపు

(ప్రజా సీమ):

కాకినాడ జిల్లా కరప మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో నిర్వహించిన శానిటేషన్ రిక్షాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా హాజరై, పంచాయతీ సిబ్బందికి రిక్షాలను అందజేశారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా మంజూరైన 24 శానిటేషన్ రిక్షాలను కరప మండలంలోని 11 గ్రామ పంచాయతీల ప్రతినిధులకు ఎమ్మెల్యే పంతం నానాజీ స్వయంగా పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గ్రామీణ వీధులు, ఇరుకైన సందుల్లో కూడా సులభంగా తిరిగి చెత్తను సేకరించడానికి ఈ రిక్షాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. గ్రామాలు పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా విలసిల్లాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తడి చెత్త మరియు పొడి చెత్తను ఇంట్లోనే వేరు చేసి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ?గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు బుద్దాల రామ్ ప్రసాద్ మామయ్య ఇటీవల మరణించడంతో వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, డా. చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా, బండారు మురళి, దేవు వెంకన్న, భోగిరెడ్డి కొండబాబు, నల్లే ప్రసన్న కుమార్, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, రాంబాల వెంకటేశ్వరరావు, గొల్లపల్లి చంద్ర శేఖర్, సైనవరపు భవాని శంకర్, దూడల నారాయుడు, గంటా వీరయ్య చౌదరి (వీరబాబు), వాసిరెడ్డి సత్తిబాబు, వెలుగుబంట్ల సూరిబాబు, పుణ్యమంతుల సింహాద్రమ్మ అన్నవరం, పబ్బినీడి పద్మావతి ప్రసాద్, యాళ్ల పండు, పేకేటి దుర్గా ప్రసాద్, పేపకాయల వెంకట రమణలతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ సేవలపై క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్

(ప్రజా సీమ):

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ – పీజీఆర్ఎస్ ద్వారా సేవలు పొందిన వారు తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు.జిల్లా, మండల స్థాయి పీజీఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో ఈ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సేవలు పొందిన అనంతరం ప్రజలు మొబైల్ ఫోన్ ద్వారా కోడ్‌ను స్కాన్ చేసి సేవలపై తమ అభిప్రాయాలను సులభంగా తెలియజేయవచ్చని సూచించారు.ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించేందుకు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అభిప్రాయాలను తప్పనిసరిగా తెలియజేయాలని ఆయన ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma